5236

తనలోనె వుంటాను తనకతికి వుంటాము.
పెక్కురకములనేను పెరటిలో వుంటాను.
వింటున్నారు టైమ్ చూసుకుంటున్నారు.
మింటనంటేదేది మింగుడు పడనిదేది

చాల్లే లలితా కవిత్వం అల్లుతున్నావు, అవి పొడుపుకథలా? నీ సాధనా పరిషత్తులోనివి అవి. పోలీసులు చూస్తున్నారుమనల్ని విద్రోహు లనుకుంటున్నారేమో. పోదాంరా, లే అని లేవదీశారు. బీచీలోపార్క్ వల్చబడిందని గమనించారు. పరుగెత్తుకెళ్లి బస్ అందు కున్నారు.

— (౦) —

# కాన్సర్

## 1

పెళ్లినిగురించి మీఅభిప్రాయ మేమిటి? 'తాలాక్ తాలాక్' అనే గొంతుక లెక్కువయాయి. పెండింగ్‌లో వున్న విడాకు యింకా కొత్తడై వోర్సులు కోర్టులో జొరబడుతున్నాయి. యే మనుకోవాలి? అన్నాడు శరభయ్య. భారతీయ సంస్కృతి పడిపోతున్నదను కోవాలా? అని రెట్టించాడు.

మీ పింతల్లికెలా వున్నది? హాస్పటల్లో చేర్పించక తప్పింది కాదని కంటతడి పెట్టితిరే. శస్త్రచికిత్స తప్పదనాధ రని శోకిస్తిరి. అసలువ్యాధిపేరు చెప్పగలిగారా? యేమిటాన్న

పడుతున్నది మీపిన్ని. చూడలేక పోయినాను. ఆమె చాలా తీసేశారు ఒక్క నెలలో, కలకలలాడుతూ నవ్వులు వెదజల్లే మొహం బాధతో ముడుచుకుపోయింది అన్నాడు అడ్వకేట్ రంగారావు.

ఆ, ఆ, చెప్పారు, చెప్పారు, చెప్పకముందే బావున్నది, నయమై పిన్ని యింట్లో తిరుగుతుందనే ఆశతో ఉండేవాడిని, ఇప్పుడా ఆశ వదులుకోవచ్చు, కాన్సరేనని తేల్చారు, స్పెసిమన్ పంపితే ఢిల్లీనించి పాజిటివ్ రిపోర్టు వచ్చిందిట, దీనంగా చూశాడు.

అయ్యో పాపం! మిమ్మల్నందర్నీ కన్నబిడ్డల్ని పెంచి నట్టే పెంచింది, బావగారూ తోడుకోడలు పిల్లలని యేనాడూ అనుకోలేదు, మొదటే కనిపెట్టకపోయారూ? అపుడే శస్త్రచికిత్స చేసి తొలగిస్తే బావుండేదేమో! సింపతీ చూపాడు అడ్వకేట్.

ఉండేదిగాదనే అంటున్నారు, అదలా వ్యాపిస్తూ తిరగబెడుతుందిట, కాన్సర్ అనే పేరు క్రాబ్ అంటే యెండ్రికాయలాగా అడ్డంగా పాకుతుందని పేరు పెట్టారుట, దాని స్వభావమంతేట, నిరాశపడ్డాడు.

ఒక విధంగా పెళ్ళిగూడా అంతేనని నా అభిప్రాయం, మీరు అడిగారు గనక చెప్తున్నా, కలతలు ద్వేషాలు, అక్రమ సంబంధాలూ వస్తాయి, గృహస్థాశ్రమంలో మనసులు విరిగిపోతాయి, తెలిసే పెళ్ళిళ్ళు చేసుకుంటారు, చేస్తూ ఉంటారు, ఒక్కొకసారి ఆ పెళ్ళి అనే వ్యాధి ఒక్క సంవత్సరానికే ముదిరి

విడాకుల చికిత్సకు దారి తీస్తుంది. కళ్ళెత్తి నవ్వుతూ చూశాడు అడ్వకేట్ రంగారావు.

అదేదో పవిత్రబంధమని గొప్ప పేరున్నదాన్ని అలా క్రూరమైన వ్యాధితో పోల్చారేం? వలపు అనీ మోహమనీ శృంగారమైన పేర్లు పేర్లున్నాయి.

వలపు అంటే అనిశ్చితమైన వూహ అని అర్థమున్నది, ఇంక మోహం అంటే అసలైన అర్థం, రెండోదేదీ గుర్తురాక పోవటం, మరొకటేదీ కనిపించకపోవటం అనే బుద్ధి మాంద్యాన్ని మోహం అంటారు. అలాటి కథ ఉన్నది. ఆంగ్లంలోనే లౌ యిజ్ బ్లైండ్ అని సామెత ఉన్నది, అలా పెళ్ళి గూడా వ్యవహారమే. రాజకీయాలలాగా లావాదేవీలతో కూడినదే, అందుకే ఔడిసికొట్టి చీలిపోయేవరకూ వెళ్తుంది. పూర్వం స్త్రీ పుట్టింటికెళ్ళిపోయేది, ఆ మొదటి పెళ్ళానికి చిత్త చాంచల్యమని పేరు పెట్టి పురుషుడు మరొక పెళ్ళి అనే వ్యాధికి లొంగిపోయేవాడు. మిష చూపటం సులభం, పిల్లలు లేరనో, గయ్యాళి అనో, అనారోగ్యం మనిషనో అనేవాడు. ఇద్దరికీ ఆస్తులూ, సమానస్థాయీ, నిల్వలూ ఉంటే మరీ త్వరగా తేలిగ్గా విడిపోయేవారు, మా మేనత్త తన భర్త వ్యాపారం పెడతా నగలిమ్మన్నాడని మిష పెట్టి కూతురుతో సహా తల్లివద్దకు వచ్చేసింది. పసుపు కుంకం కింద యిచ్చిన పొలమూ, తండ్రి యిచ్చిన యిల్లూ, ఒంటెడు నగలూ ఉన్నాయామెకు, ఆమె చెప్పిన కారణం నిజం కాదని గ్రహించింది తల్లి. కలతలు, అధికారం లేకపోవటం, యింకో స్త్రీ ఉన్నదనీ, తనను నిరాదరిస్తున్నాడనేవి దాచి, నగలడిగా

డని చెపుతున్నాడని ఊహించింది. ఆ దంపతుల మధ్య వ్యాధి ఒక్క యాడాదికే ముదిరింది, విడాకుల చికిత్సకు దారి తీసింది, పెళ్ళి అనే రోగం మొదలుకాగానే, వ్యాధి లక్షణాలు తెలియకనే గదా పెళ్ళి జరిగిపోతుంది, అతడెట్టివాడో దాచ గలిగారన్న మాట, వ్యాధి దాగక ముదిరి పైకి తేలింది అని కళ్ళెత్తి చూశాడు అడ్వకేట్.

శరభయ్యకి నవ్వు వచ్చింది. గానీ తొక్కిపట్టాడు.

మరి మీరిలా పోలిస్తే కొంతమంది విడాకుల జోలికి పోకుండా ఉండటం చూస్తున్నామే, గుట్టుగా ఉంటున్నారు. కోర్టుకెక్కటం లేదు, యేమంటారన్నట్టు చూశాడు.

అంటే ఆ వ్యాధిని యిద్దరూ భరిస్తూ, తమ స్వంత వద్ద తిలో ఆ చికిత్సను రోగాన్ని అరికడుతూ కాలం గడుపుతున్నా రన్నమాట. నా పినతండ్రికి కాన్సర్ వ్యాధి నోకి వదేళ్ళ యిందనీ, చివరికి ఒకిత్స చేసిన వైద్యులు చెప్పారు. బాగా ఆరోగ్యం బలం ఉండి యెదిరించగలిగాడని అన్నారు. ఆ వ్యాధి జాండిస్ రూపంలో పైకి వచ్చి అయున అంతు చూడా లని చూస్తే మా బాబాయే గెలిచాడు. మళ్ళా టెంపరేచర్ వస్తుంటే టైఫాయిడ్ అన్నారు గానీ కాదుట, మొదట ఉన్న వ్యాధే చంపేయాలని ఆ రూపంలో వచ్చిందిట, కాని మళ్ళా బాబాయే గెలిచాడు. చాలా చివ్వరికి తొంభైయ్యోవడిలోకి నడిచాక శక్తి షడిగి వ్యాధివంక చూస్తు జయించుకో అని నవ్వాడు. అలాగే విడాకుల జోలికి పోని దంపతులు రహ స్యంగా పోరాడుతూ జీవితాన్ని బండి లాగినట్లు లాగేస్తున్నా

రన్న మాట, కాని వ్యాధి సమూలంగా నశించదు, యెక్కడో అక్కడ దుంపపిలక వేసినట్లు తేల్తానే ఉంటుంది.

ఈమాటు శరభయ్య నవ్వు ముఖం పెట్టాడు గానీ, పళ్ళు బైట పెట్టి నవ్వలేదు.

మీరన్నది నిజమే కావచ్చు గానీ,

ఇంక కానీ లేదు రూపాయా లేదు, ఒక గొప్ప సినీ నటుడిని చాలామంది ప్రియురాండ్రున్నారే, ఒకరిని పెళ్ళాడ రాదా? అని అడిగారుట, దానికా నటుడు పెళ్ళి అనేది ఒక రకమైన పక్షి అని తెలుసుకున్నవాడై పెళ్ళి అనే ఆట ఆడలేదు గనక ప్రియమైన అందరూ ఉన్నారు. యెవరి ప్రేమ వారిది, కాని పెళ్ళాడావో రెక్కలు రాని పక్షి పిల్లలాగా ఉన్న ప్రేమ, రెక్కలొచ్చి యెగిరిపోతుంది, [illegible] ఆలు మిగులుతుంది, ఆలూ తేలూ ఒకటే, ఆలు గాదది యెఱ్ఱతేలు గాని, అని ఒక గొప్ప కవి ఆలు మీద శతకం వ్రాశాడు. అంటే కవికి కాన్సర్ వ్యాధి లక్షణాలూ, దారుణ ఫలితం తెలుసన్న మాట, ఒక్కొక్క పెళ్ళి ఆర్నెల్లకే ఫటాఫట్ అని నటుడు పెద్దగా నవ్వాడుట.

ఈ మాటు శరభయ్య నవ్వ గలిగాడు.

మరికొంతమంది అన్యోన్యంగా ఉన్నట్టు పెళ్ళి తమనేమీ బాధించనట్టూ కనబడతారే?

అవును, అందులో ఒకరు స్ట్రాంగ్ మైండ్, కన్నింగ్, మాట చాతుర్యం కలిగి మనిషిని వంచుకు రావటం చేతానన్న మాట, రెండోవారు వీక్‌మైండ్, సోది చెప్పే మనిషిది స్ట్రాంగ్ మైండ్, సోది అడిగే స్త్రీది వీక్ మైండ్ అందుకని సోది వింటూ

నమ్ముతుంది. సంఘానికో ఒంటరితనానికో వెరుస్తున్నారన్న మాట. కొంతమందికి, రాక్షసత్వం, పెంకెదనం, మొరటుదనం యిష్టముండవు. తప్పించుకునేందుకు మంచిమార్గమూ కనబడదు. కనక ఆవ్యాధికిలోబడి రోజులునెట్టేస్తూ పచ్ఛంపానం చూసుకుంటున్నట్టూ. ఆ వ్యాధి కాదేమో అనే ఆశతోనూ కాలం నెట్టేస్తూ తన కారెక్టర్ని తనునిలబెట్టుకుంటారు వ్యాధిపైకి కనబడనీయరు. యెవరైనా బైటపెట్టినా, అంటే మీ యిద్దరి మాటలూ కలియవు చూశావా? మీ ఆశయాలు వేరు. యెడమొహం పెడమొహం, నువ్వుపిల్లలకి పెళ్లిచేద్దామంటే మీ ఆయన, చదివించి వదిలేద్దాం వాళ్ల పెళ్లి వాళ్లే చేసుకుంటారు అన్నాడు. నువ్వు నలుగురితోబాటు నారాయణా అంటే మీ ఆయన తాబట్టిన కుందేటికి మూడేకాళ్లంటున్నాడు అని హేళనగా కటువుగా అంటే ఆమెనేర్పుగా మేము ఒకరికొకరం దాసులం కాలేదు. యెవరి వాక్స్వాతంత్ర్యం వారిది. అందుకని అలా అనగలుగుతున్నారు మీరు. అందరి కాపరాల్లోనూ యేదో లొసుగు వుండనే వుంటుంది. పిల్లికి బిచ్చం పెట్టరు మీరు. కాకికి యెంగిలిచేయి విదిలించరు. మా ఆయన దానకర్ణుడు అని తీయగానవ్వుతూ అంటించింది. గేలిచేసినామె మొహం ముడుచుకు వెళ్లిపోయింది.

మొత్తంమీద పెళ్లి అనేది వ్యాధి అని మీ అభిప్రాయం?

నాఅభిప్రాయమేమిటి? మీరూ అలాగే నమ్మాల్సివస్తుంది ఈ తల వూరికే పండిందా నాకూ? ఒక్కోరివ్యాధి ఆర్నెల్లకే పది నెల్లకే ముదిరి యేచికిత్సకీ అలివిగాదు. విడాకులు తీసుకోవాల్సిందే. నామనుమరాలు అంటే మేనగోడలుకూతురు స్వేచ్ఛా

జీవి. తండ్రి గొప్ప పదవిలో వున్నాడు. రెండుచేతులా ఆర్జి స్తున్నాడు, మనుమరాలు తెలివిగలది, ఇరవై మూడోయేట థీసిస్ పెట్టేసింది, అంతో్రిపాలజీలో డాక్టరేట్ యిచ్చారు. తల్లి చదువుచాల్లే అని తిట్టి డబ్బును గడ్డివరచగా చూసి, వాయు సేనలోవున్న అందగాడినీ, పిన్నవయసువాడినీ గాలించియేరి పెళ్ళి చేసింది. మొత్తం అయిదు లక్షలు వప్పు బెల్లాలకింద ఖర్చయినై, కాని యేమిలాభం! పెళ్లైన మొదటియేడే కొడుకు గలిగాడు. వాడికి పుట్టినరోజు పండగన్నా చేయలేదు, వ్యాధి త్వరగాముదిరి. నామనమరాలు కొడుకుతోసహా తండ్రివద్దకు వచ్చేసింది. అంతత్వరగా యెలాముదిరిందని యిరుగుపొరుగు విడ్డూర పడ్డారు. డాక్టర్లని అడిగారు. చికిత్సకు వెళ్ళి బతుకు తుందా? కాన్పరణగి పోతుందా? నిక్షేపమంటి సంబంధం, బాంధవ్యం తెగిపోవలసిందేనా? అని అడిగారు. వ్యాధికి కార ణం వుండదా అన్నారు.

వుండకేం వుంటుంది. కనిబెట్టాలి. అన్నారు డాక్టర్లు.
" తెలిసిందీ కారణం? "

మీఅమ్మాయి వ్యాధికి కారణాలు, తనకని ప్రత్యేకం ఒక దాసిని పెట్టలేదుట, దాసీతేమో యెదురు చెపుతారట. అత్త గారేమో, నీపన్లు నువే చేసుకో ఈమహా పట్నంలో లేబర్ కష్టం, పరి పెట్టుకు పోవాలి, అన్నదట. ఆమె కోడలికేమీ అందించ దుట, ఆమె అసలు యింటిపట్టు నుండదుట సోషల్ వర్కరట. మొగుడేమో అన్నీ అందించాలిఅని డిమాండ్ చేస్తాటట. రాత్రు ళ్లు ద్రైనందిన కార్యక్రమం జరగాల్సిందేనట తెలిందేమనగా తానే దాసిఅని, అయిదులక్షలు మంచినీళ్లలాగా వాడి, నన్ను

మీకప్పగించింది దాసిగా మార్చటానికా? అంటుండగానే ట్యూమర్ పెద్దదైనట్టు వ్యాధిముదిరిపోయి అమ్మాయి వేవిళ్లజ్వరంతో కాన్పుతో, చాకిరీతో చిక్కి శల్యమై తల్లిదండ్రులి వద్దకి వచ్చేసింది.

ఆ అమ్మాయికి పోస్ట్ డాక్టర్లకోర్స్‌లో స్కాలర్‌షిప్ వచ్చింది. పేపర్ను రిలీజ్ చేసింది. విదేశంలో యింకా పరి. శోధన జరపాలని వెళ్లిపోయింది. బిడ్డను తల్లికప్పగించింది తల్లిచికిత్సకు ఒప్పుకున్నది. ముద్దులుమూటగట్టిన మనుమడు. కూతురుకి స్వేచ్ఛ దానిఅందం స్తోమతాచూసి విదేశంలో మరోడు వరిస్తాడనే ధీమా. మాదేంపోయింది? విడాకులు తెప్పించేస్తాం. పలుకుబడివుంటే శాస్త్రీయంగా రెండేళ్లు వేచివుండక్కర్లేదు. నష్టపరిహారం అడగరుగనక ఆర్నెల్లలోనే యిప్పిస్తాం ఆమ్మాయి విదేశంవెళ్లేలోపునే వస్తుంది, అన్నారు డాక్టర్లవంటి అడ్వొకేట్లు

వీరిద్దరూ చర్చిస్తుండగా శరభయ్య చెల్లెలు సిటీనించి వచ్చిందని వార్తఅందింది. శరభయ్య వెళ్లిపోయాడు.

రంగారావుగారు కాన్సరువ్యాధిని కంట్రోల్ చేయాలని గ్రంధాలు చదువుతూ పేపర్లు వ్రాస్తున్నాడు.

మూడనెలలు గడవలేదు. రంగారావుని చూడవచ్చాడు శరభయ్య.

రంగారావుగారు బిజీగావుండి కళ్ళద్దాల మీదినుంచి చూస్తూ సాదరంగా అడిగాడు.

కూచోండి, మీ పిన్ని కెలావున్నది. అలా వున్నారేం? ఆముదం తాగినట్టు? అని నవ్వించాలని చూశాడు.

చికిత్స జరిగిన నెలకే పిన్నిపోయింది. బాగాముదిరిందన్నాడు సర్జన్. మా అన్నకూ, నా చెల్లికీ కాన్సరు అని వైద్యులు తేల్చారు. వాళ్లిద్దరూ మిమ్మల్ని సంప్రదించి లా ప్రకారం చికిత్స పొందాలని వస్తున్నారు. వదిన పొలిటీషియన్. కుంభకోణంలో యిరుక్కున్నది, నా బావమరిదికి బ్రహ్మర్షి నాయుడుగారు ఆరాధ్యదైవం. ఆయన బోధలు ఆచరణలో పెట్టి సంఘసంస్కారంచేసాడు. అన్నాడు విచారంగా

"ఆఁ" అని నోరుతెరిచాడు రంగారావు అడ్వకేట్.

ఆ వ్యాధికి తిరుగులేదా అను కున్నాడు.

— (ం) —